Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 157 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 27 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## భారత్‌తో ప్రపంచానికి భద్రత, సుస్థిరత..

## యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలి వ్యాఖ్య




**ఇంటర్నెట్ డెస్క్:** భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లాయెన్.. రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం, ఆమె తన మనసులో మాటను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. భారత దేశ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడం తన జీవితంలో లభించిన అతి పెద్ద గౌరవ మని వ్యాఖ్యానించారు. భారతదేశ విజయ ప్రస్థానంతో ప్రపంచానికి శాంతిసౌభాగ్యాలు, సుస్థిరత లభిస్తాయని వ్యాఖ్యానించారు. అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. ఉర్సులాతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా కూడా ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన విషయం తెలిసిందే. తొలుత రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో కలిసి ఉర్సులా, ఆంటోనియో కొస్టా ప్రెసిడెంట్ గార్డ్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, రాష్ట్రపతితో కలిసి ప్రత్యేక బగ్గీలో కర్తవ్యపథ్ వద్ద ఏర్పాటు చేసిన వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. రాష్ట్రపతితో పాటు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం అనంతరం, ప్రముఖులు పరేడ్‌ను వీక్షించారు. ఇక రేపు భారత్, ఈయూ (ఐరోపా సమాఖ్య) మధ్య జరగనున్న శిఖరాగ్ర సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈయూతో భారత్ కుదుర్చుకోనున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమితాసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే భారత్‌కు ఈయూ ముఖ్య వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈయూ-భారత్‌ల వాణిజ్యం 135 బిలియన్ డాలర్లను దాటింది. ఒప్పందం తరువాత ద్వైపాక్షిక వాణిజ్యం కొత్త పుంతలు తొక్కుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఏపిసిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కమిషనర్ కె.కన్నబాబు

**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతి-రాయపూడిలోని ఏపిసిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకలలో కమిషనర్ కె.కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఏ. భార్గవ తేజ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ జెండా ఆవిష్కరించి, మన రాజ్యాంగం, అది నేర్పిన విలువలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని నడుచుకోవాలని, రాజ్యాంగ స్పూర్తితో విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు. అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు ఉద్యోగులుగా గర్వించాలన్నారు. ఈ బృహత్తర నిర్మాణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు పాల్గొని ప్రతిభ కనబరుస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ సూచనల మేరకు రాజధాని అమరావతిలో వేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. APCRDA ఆధ్వర్యంలో బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, అమరావతిని వివిధ రంగాలలో పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సిఆర్‌డిఏ ఆఫీసులోని అన్ని విభాగాల్లోనూ ప్రతిభ కనబర్చిన పలువురు ఉద్యోగులకు కమిషనర్, అడిషనల్ కమిషనర్ ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయ ఉన్నతాధికారులు,



ఉద్యోగులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ సంస్థాగత నిర్మాణంపై హైకమాండ్ స్పెషల్ ఫోకస్



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ రాజకీయాల్లో అధికార తెలుగు దేశం పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తోంది. జిల్లా కమిటీల నియామకం పూర్తి కావడంతో, రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు ముమ్మరం చేసింది. రేపు (జనవరి 27) మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాల నేతలతో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ భారీ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. నాయకత్వ పటిష్టత, రాబోయే సవాళ్లు, పార్టీ బలోపేతమే ఈ సమావేశం ప్రధాన అజెండాగా తెలుస్తోంది. ఈ కార్యక్రమం టీడీపీ భవిష్యత్ వ్యూహాలకు దిశానిర్దేశం చేయనుంది. 2024 ఎన్నికల విజయం తర్వాత, ప్రభుత్వ పాలనతో పాటు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు చంద్రబాబు, నారా లోకేశ్ కసరత్తు చేస్తున్నారు.

**జిల్లా కమిటీల భర్తీ పూర్తి..**

టీడీపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే క్రమంలో హైకమాండ్ ఇటీవలే అన్ని జిల్లాలకు సంబంధించి నూతన కమిటీలను ప్రకటించిన విషయం తెలిసిందే. సామాజిక సమీకరణలు, సీనియారిటీ, యువతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ ఎంపిక జరిగింది. ముఖ్యంగా యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలకు గుర్తింపునిస్తూ ఈ పదవులను కేటా యించారు.

**రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు..**

జిల్లా కమిటీల ప్రక్రియ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర కమిటీ వైపు మళ్లింది. రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలను ఎవరికి అప్పగించాలనే అంశంపై చంద్రబాబు, లోకేశ్ సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. కొత్త రక్తంతో పాటూ అనుభవం ఉన్న నేతలకు రాష్ట్ర కమిటీలో పెద్దపీట వేయనున్నట్లు సమాచారం.

**వర్క్‌షాప్..**

టీడీపీ చరిత్రలో జిల్లా కార్యవర్గాలకు నిర్వహించే ఈ వర్క్‌షాప్ అత్యంత కీలకంగా మారింది. ఈ వర్క్‌షాప్‌కి చంద్రబాబు, లోకేశ్, 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కీలక నేతలకు ఇప్పటికే అధికారిక ఆహ్వానాలు అందాయి. ఈ వర్క్‌షాప్‌లో అధినేత కేడర్‌కు పలు అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఎలా అభివృద్ధి చేయాలి..?. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి..? అనే అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నారు. కేవలం అధికారంలో ఉన్నామనే ధీమాతో కాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటు బ్యాంకును మరింత స్థిరపరుచుకోవడంపై చంద్రబాబు.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం ఎలా ఉండాలి..? కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎలా తీసుకెళ్లాలి..? అనే అంశాలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు.

**నారా లోకేశ్ ఫుల్ డే షెడ్యూల్..**

మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నారా లోకేశ్ అమరావతిలోని టీడీపీ కార్యాలయంలోనే శ్రేణులకు అందుబాటులో ఉండనున్నారు. ఆయా జిల్లాల నేతలతో యువనేత వ్యక్తిగతంగా మాట్లాడే అవకాశం ఉంది. పార్టీ యువతకు దిశానిర్దేశం చేయడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించనున్నారు.

## రాష్ట్ర కూట రెడ్డి సేవా సమూహం కేలండర్‌ని ఆవిష్కరించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో పిలవబడుతున్న రాష్ట్ర కూటులు, రెడ్డి బిడ్డలను ఏకతాటిపై నిలిపేందుకు ఏర్పాటైన రాష్ట్రకూట రెడ్డి సేవా సమూహం నూతన సంవత్సరం కేలండర్‌ను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన చేతులు మీదుగా సోమవారం నెల్లూరులో ఆవిష్కరించారు. ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన రెడ్డి సమ్మేళనంలో దక్షిణ భారత దేశంలో ఉన్న ఏడు రాష్ట్రాలలోని రెడ్డి వర్గీయులు హాజరయ్యారని, ఉత్తర భారతదేశంలో రాష్ట్రకూటులుగా పిలవబడుతున్న రెడ్డిలను కూడా కలుపుకొని సేవాసమూహంను బలోపేతం చేస్తామని రాష్ట్రకూట రెడ్డి సేవా సమూహం జాతీయ అధ్యక్షులు జడ్డు రమణారెడ్డి ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకూట రెడ్డి సేవా సమూహం జాతీయ అధ్యక్షులు జడ్డు రమణారెడ్డి, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ద్వారం వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.శ్రీనివాసులు రెడ్డి, సంయుక్త రాష్ట్రం



లో కార్యదర్శి వరికూటి వెంకట రమణారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు డాక్టర్ పోలంరెడ్డి సందీప్ చైతన్య రెడ్డి, జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు










**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర స్థాయి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి రాయపూడిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్‌ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు. వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ (గరల్స్), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్‌కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్‌గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్‌కు అందించారు. పెరేడ్‌లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహుతులను అలరించాయి. పెరేడ్‌కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ.రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా.కె.ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్‌గా జంగారెడ్డి గూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్.సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐఆర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఎం.శివరామకృష్ణలు వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

**ఆకట్టుకున్న అలంకృత శకటాలు:**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి. శకటాల్లో వందేమాతరం-150 సంవత్సరాల ఇతివృత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రధమ, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయంతో రూపొందిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివృత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యం, ఉపాధి స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పర్యాటక శాఖ, జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖలు, రైతు-వ్యవసాయ సాంకేతికతతో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖలు, మౌలిక వసతులు & పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చు తగ్గింపు) -- శక్తి, ఇంధనం నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత, చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్టీజిఎస్ శాఖల శకటాలు ప్రభుత్వ సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలను స్పష్టంగా ఆవిష్కరించాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ కళారూపాల మేళవింపుతో రూపొందిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంతో వన్ ఎర్త్ వన్ లైఫ్

## - విజయవాడ నగర పాలక సంస్థ సంయుక్తంగా బిఆర్‌టిఎస్ రోడ్డులో ఉచిత దేశవాళీ మొక్కల పంపిణీ




**విజయవాడ, (రాజధాని వార్తలు):** హరితాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా వన్ ఎర్త్ వన్ లైఫ్ (టెర్రస్ గార్డెన్ గ్రూప్) మరియు విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రోజు విజయవాడ నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డులో ఉచితంగా దేశవాళీ మొక్కలు మరియు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవాళీ విత్తనాలు, బాలాజీ నిమ్మ, బంగినపల్లి మామిడి, నూరు వరహాలు మరియు మందార మొక్కలను విజయవాడ నగరవాసులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వన్ ఎర్త్ వన్ లైఫ్ గ్రూప్ అడ్మిన్ లీలా కుమారి ఏలూరి మాట్లాడుతూ, "ప్రతి ఇంటి మిద్దెపై ఒక మొక్క పెరిగితే అదే నిజమైన పర్యావరణ రక్షణ" అని తెలిపారు. అలాగే శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం లేకుండా హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ పర్యావరణహిత కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్రకి మరియు ఉప ఉద్యాన సంచాలకులు (డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్) చంద్రశేఖర్‌కి వన్ ఎర్త్ వన్ లైఫ్ సంస్థ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, ఉచితంగా మొక్కలు స్వీకరించిన విజయవాడ నగరవాసులు వాటిని నాటి, సంరక్షిస్తూ, పెంపొందిస్తూ, హరితాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆమె వినమ్రంగా కోరారు. ఈ కార్యక్రమంలో వీరవనిత, మద్దిరాల కమలాకర రావు, లుదియ, తూనుగుంట్ల శేఖర్, జయలక్ష్మి, శశిలక్ష్మి, హారతి మరియు పాలడుగు సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం సాకారం అవుతుందని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరయ్యేలా కృషి చేయాలి

## - స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎస్. రంగశాయి
## - అక్రిడిటేషన్ కమిటీల సభ్యులుగా నియమితులైన అసోసియేషన్ ప్రతినిధులకు శిక్షణా సదస్సు









**విజయవాడ, (రాజధాని వార్తలు):** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరయ్యేలా కృషి చేయాలని స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎస్. రంగశాయి అన్నారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీల సభ్యులుగా నియమితులైన అసోసియేషన్ ప్రతినిధులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నగరంలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంగశాయి ప్రసంగిస్తూ.. అక్రిడిటేషన్ జీవోలోని నిబంధనలపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకుని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరయ్యేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడటమే కాకుండా.. అక్రిడిటేషన్ల జారీలో చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం జరక్కుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జీవోలో ఉన్న కొన్ని నిబంధనలను సవరించాల్సిన అవసరం ఉందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సమాచార శాఖ డైరెక్టరు దృష్టికి తీసుకువెళ్లామని పేర్కొన్నారు. ఎంప్యానల్డ్ పత్రికలకు అక్రిడిటేషన్ల సంఖ్యను పెంచాలని, నాన్ ఎంప్యానల్డ్ పత్రికలకు రాష్ట్ర స్థాయిలో కనీసం ఒక్క అక్రిడిటేషన్ అయినా మంజూరు చేయాలని అన్నారు. ఈ అంశాలపై ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో అసోసియేషన్ నుంచి చేసిన ప్రతిపాదనలకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కమిటీల సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అసోసియేషన్ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని కోరారు. ఎంప్యానల్మెంట్ పెండింగ్ ఫైళ్లు, ఇతర సమస్యల గురించి త్వరలోనే ఐ అండ్ పీఆర్ డైరెక్టరును కలిసి పరిష్కారమయ్యేలా చూస్తామని రంగశాయి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపీనాథరావు, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు నిట్టల శ్రీనివాస్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, 26 జిల్లాల అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాలనలో సాంకేతికతతో ఉద్యోగులపై పని భారం తగ్గించండి

## - టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఏడాదిగా 2026
## - ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, (రాజధాని వార్తలు):** పాలనలో టెక్నాలజీని విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సమర్ధత లేకపోతే శిక్షణ ఇచ్చి, నిరంతరం పర్యవేక్షించాలని.. తద్వారా ఫలితాలు సాధించవచ్చన్నారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించేలా కోరారు. 2026 సంవత్సరం టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్‌గా మారాలని, ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని స్పష్టం చేశారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్సులు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. మన మిత్ర - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నట్టు... ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.

# ఐకమత్యంగా ఉండండి - బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధిలో భాగస్వాములు కండి

## - ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భారీ పరిశ్రమలు రాబోతున్నాయి - స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం - కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తాను
## - బుచ్చిరెడ్డిపాళెం టిడిపి నాయకుల సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా వుంటూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన బుచ్చి పట్టణ సమన్వయ సమావేశంలో టిడిపి నాయకులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నాయకుల మధ్య ఏదైనా భేదాభిప్రాయాలు వుంటే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసేవారికి తన పూర్తి మద్దతు ఉంటుందని, అయితే తన పేరును దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఏదైనా సమస్య వుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇఫ్కో కిసాన్ సెజ్ భారీ పరిశ్రమలు రాబోతున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. వీటి ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇచ్చి ఇఫ్కోలో స్థాపించే పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆమె వెల్లడించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో పరిశ్రమల స్థాపనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దృష్టికి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్‌లను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు పరిచేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ నిధులు అందుబాటులో లేని సందర్భాలలో ఎంపీ లార్డ్స్, విపిఆర్ ఫౌండేషన్ మరియు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్‌లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ల నస్రీన్ ఖాన్, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవంను మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఈ దినోత్సవాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా నుంచి గ్రామ/వార్డు స్థాయి వరకు నిర్వహిస్తుంది, 2026 సంవత్సరానికి థీమ్ "ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికల సాధికారత బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత మరియు సాధికారతపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం.

ప్రధాన ఉద్దేశ్యాలు:

బాలికల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, బాలికల సమగ్ర అభివృద్ధి, సాధికారతకు అవకాశాలు కల్పించడం, లింగ వివక్షను తొలగించడం బాలికల హక్కులు, గౌరవం, సమానత్వం నిర్ధారించడం, ఆరోగ్యం, పోషణ, సంక్షేమంపై అవగాహన కల్పించడం. బాలికలపై లింగ వివక్షత నిర్మూలించడం, బాల్య వివాహాల నివారణ, బాలికల విద్యను ప్రోత్సహించడం, అలాగే వారి సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాలపై ఈ దినోత్సవం దృష్టి సారిస్తుంది. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పఢావో, ICDS, POSHAN అభియాన్ వంటి పథకాలు బాలికల అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ సందర్భంగా ఔజణ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, పాఠశాల స్థాయి కార్యక్రమాలు నిర్వహించి బాలికల విలువను సమాజానికి తెలియజేయడం జరుగుతుంది. బాలికలకు విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి యొక్క బాధ్యతగా ఈ రోజును చేసుకుంటున్నాము. బాలికలు సురక్షితంగా, ఆత్మవిశ్వాసంతో, గౌరవంతో ఎదగగలిగినప్పుడే కుటుంబం, సమాజం మరియు దేశం అభివృద్ధి చెందుతాయి. అందువల్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, బాలికల సాధికారతకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉంది. తేదీ:24.1.2025 న శంకరన్ హాల్, కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీయుత. హిమాన్షు శుక్లా చేతులు మీదుగా జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్స్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వీ.వెంకటేశ్వర్లు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారి బి.హీనా, ICDS CDPO అరుణ, బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ పాల్గొన్నారు.

# ఎద్దల నరేంద్ర రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి అనిల్ కుమార్

**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలు శనివారం గూడూరు మండల పరిధి మంగళపూరులోని నరేంద్ర రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వీరి వెంట బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ కుమార్ రెడ్డి గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, మంగళపూర్ సర్పంచ్ వసంత రెడ్డి, వైసీపీ నాయకులు కొట్టు అశోక్ ఈదురు ప్రసాద్, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, ఇందుకూరు జనార్ధన్ రెడ్డి మహేంద్ర యాదవ్ తదితరులు ఉన్నారు.



# వైసీపీ నాయకులు నరేంద్ర రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ తనయుడు



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డికి పితృవియోగం జరిగింది. విషయం తెలుసుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి శనివారం గూడూరు మండల పరిధి మంగళపూరులోని నరేంద్ర రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, సుభాన్, ఇందుకూరు జనార్ధన్ రెడ్డి మహేంద్ర యాదవ్ తదితరులు ఉన్నారు.

# రావి ఆకులు పేపర్ కార్వింగ్ చిత్రాలతో రిపబ్లిక్ డే శుభాకాంక్షలు...సోమా పద్మా రత్నం




**నెల్లూరు, (రాజధాని వార్తలు)::** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జడ్.పి హైస్కూల్ ప్రముఖ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మా రత్నం రావి ఆకులు మరియు పేపర్ కార్వింగ్ చిత్రాలతో రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమా మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందినప్పటికీ మనకంటూ ఒక సొంత చట్టం ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న 6 రోజునే మన దేశం పూర్తిస్థాయి గణతంత్ర రాజ్యంగా అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈరోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం రాజ్యాంగం గొప్పతనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం ఇది కేవలం ఒక పుస్తకం కాదు కోట్లాది భారతీయుల స్వేచ్ఛ సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం మన బాధ్యత గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు బాధ్యతలు కూడా దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి అని తెలియజేశారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం

**- ప్రతి పౌరుడి వద్ద ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధమే ఓటు - జాతీయ ఓటర్ల దినోత్సవంలో డక్కిలి డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి పిలుపు**



**డక్కిలి, (రాజధాని వార్తలు):** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని డక్కిలి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం డక్కులి తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటు ప్రాముఖ్యతను వివరించి సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి చేతిలో ఉన్న విలువైన శక్తి అని పేర్కొన్నారు. కుల, మత, వర్గ, భాషా భేదాలకు అతీతంగా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాక స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించాలని సూచించారు.

**ఓటర్ల ప్రతిజ్ఞ**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**సీనియర్ సిటిజన్లకు ఘన సన్మానం**

సమాజంలో పెద్దల అనుభవాన్ని గౌరవిస్తూ పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలు, పూలమాలలతో డిప్యూటి తహసీల్దార్ ప్రసన్న రాణి ఘనంగా సత్కరించారు. ఓటు విలువను సమాజానికి చాటిచెప్పడంలో పెద్దల పాత్ర అమూల్యమని ఆయన పేర్కొన్నారు.

**యువతకు పిలుపు**

18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని డిప్యూటి తహసీల్దార్ ప్రసన్న రాణి పిలుపునిచ్చారు. ఓటు విలువను గుర్తించి ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలని సూచించారు.

**ఓటు హక్కు ఒక బాధ్యత**

భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి తెలిపారు. ఓటు ద్వారానే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ కంటే నరకాసురుడే నయం.. జగన్ మళ్లి వస్తే రాష్ట్రం నాశనమే

**- అందుకే అమరావతి రాజధానికి చట్టబద్ధత - అమరావతిని ఇంచకూడా కదల్చలేరు - ల్యాండ్ టైట్లింగ్ వంటి దుర్మార్గ చట్టాన్ని తెచ్చింది జగనే - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ధ్వజం**





**డక్కిలి, (రాజధాని వార్తలు):** వైసీపీ అదినేత జగన్ రెడ్డి కంటే నరకాసురుడు నయమని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం డక్కిలిలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో నేరస్తులు రాజకీయాల్లోకి వస్తే రాష్ట్రం ఎలా నాశనమవుతుందో ప్రజలు ప్రత్యక్షంగా చూశారని అన్నారు. మంచి-చెడుల మధ్య తేడాను ప్రజలు స్పష్టంగా గుర్తించాలని ఆయన సూచించారు. చెడ్డ వ్యక్తులను ప్రోత్సహిస్తే సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. అమరావతి రాజధానికి ఎవరు వచ్చినా హాని తలపెట్టకుండా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానికి చట్టబద్ధత తీసుకు వస్తున్నట్లు తెపారు. దీంతో అమరావతి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. అప్పుల ఊబిలో నెట్టివేయబడ్డ రాష్ట్రాన్ని ఇవాల సీఎం చంద్రబాబు నాయుడు తనకున్న సుదీర్ఘ అనుభవంతో గాడిలో పెట్టగలిగారని చెప్పారు. 2029 లోనూ అధికారం కూటమి దే అని ఆయన జోష్యం చెప్పారు. అంతకుముందు ఎమ్మెల్యే రామకృష్ణ అర్హులైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ మండలపార్టీ అద్యక్షడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర బ్లైండ్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు పరుచూరి పెంచల నర్సయ్య, లింగసముద్రం సొసైటీ అధ్యక్షులు రంగినేని రాజు నాయుడు, స్థానిక టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, దందవోలు వెంకట రమణారెడ్డి, పెంచలరెడ్డి, పిల్లి శ్రీనివాసులు రెడ్డి, గోవు వెంకటాద్రి, పోకూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలి - స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి ప్రత్యేక శద్ధ : హోం మంత్రి వంగలపూడి అనిత**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం ఉదయం కశింకోట మండలం తేగాడ మోడల్ పాఠశాలలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల రాష్ట్రంలో ఏదో ఒక నియోజక వర్గంలో పాల్గొంటున్నారని, ప్రతిచోట మంత్రులు, శాసనసభ్యులను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని, మరుగుదొడ్డి లేనిచోట్ల మరుగుదొడ్డి నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ఇంటినుండే ప్రారంభం కావాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో సరదాగా ముచ్చటించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందని తెలిపారు. బాలికలు ధైర్యంగా ఉండాలని, కొంతమంది పిల్లలు సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చిన్న, చిన్న పొరపాట్లు వలన పిల్లల జీవితాలను నాశనం చేసుకోకూడదని, మంచిగా చదువుకొని మహోన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. చట్టాలపై అవగాహన చేసుకోవాలని తెలిపారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు క్రీడా మైదానం కావాలని కోరగా, త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవంను మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఈ దినోత్సవాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా నుంచి గ్రామ/వార్డు స్థాయి వరకు నిర్వహిస్తుంది, 2026 సంవత్సరానికి థీమ్ "ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికల సాధికారత బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత మరియు సాధికారతపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం.

ప్రధాన ఉద్దేశ్యాలు:

బాలికల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, బాలికల సమగ్ర అభివృద్ధి, సాధికారతకు అవకాశాలు కల్పించడం, లింగ వివక్షను తొలగించడం బాలికల హక్కులు, గౌరవం, సమానత్వం నిర్ధారించడం, ఆరోగ్యం, పోషణ, సంక్షేమంపై అవగాహన కల్పించడం. బాలికలపై లింగ వివక్షత నిర్మూలించడం, బాల్య వివాహాల నివారణ, బాలికల విద్యను ప్రోత్సహించడం, అలాగే వారి సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాలపై ఈ దినోత్సవం దృష్టి సారిస్తుంది. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పఢావో, ICDS, POSHAN అభియాన్ వంటి పథకాలు బాలికల అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ సందర్భంగా ఔజణ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, పాఠశాల స్థాయి కార్యక్రమాలు నిర్వహించి బాలికల విలువను సమాజానికి తెలియజేయడం జరుగుతుంది. బాలికలకు విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి యొక్క బాధ్యతగా ఈ రోజును చేసుకుంటున్నాము. బాలికలు సురక్షితంగా, ఆత్మవిశ్వాసంతో, గౌరవంతో ఎదగగలిగినప్పుడే కుటుంబం, సమాజం మరియు దేశం అభివృద్ధి చెందుతాయి. అందువల్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, బాలికల సాధికారతకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉంది. తేదీ:24.1.2025 న శంకరన్ హాల్, కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీయుత. హిమాన్షు శుక్లా చేతులు మీదుగా జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్స్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వీ.వెంకటేశ్వర్లు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారి బి.హీనా, ICDS CDPO అరుణ, బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ పాల్గొన్నారు.

# చించినాడ వంతెనపై ఐదు రోజులు బస్సుల రాకపోకలకు అనుమతి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీనర సింహస్వామి దివ్య కళ్యాణ మహో త్సవాలు సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈనెల 27 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు చించినాడ బ్రిడ్జిపై బస్సుల రాక పోకలు పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రహదారులు భవనాల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నందు ఆర్టిసి, రహదారులు భవనాల శాఖ, పోలీసు ఉన్నతాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భక్తుల రాకపోకల అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారి సౌకర్యార్థం మరమ్మత్తులలో ఉన్న చించినాడ బ్రిడ్జిపై ఐదు రోజులపాటు తాత్కాలికంగా బస్సులు రాకపోకలకు సుమారు 16 టన్నుల బరువుతో అనుమతించాలని ఆదేశించారు. గోదావరి నదిపై భద్రత దృష్ట్యా పంట్లుపై ప్రయాణాలను నిరోధించాలన్నారు. చించినాడ వంతెనపై మార్కింగ్ ఇస్తూ ఆ మార్కింగ్‌లోనే బస్సులు రాకపోకలు సాగించేలా మానిటరింగ్ వ్యవస్థను పోలీసు, ఆర్టీసీ సమన్వయంతో అమలు చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రాకపోకలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిషనల్ ఎస్పీ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు, ఆర్టీసీ డిపో మేనేజర్లు ఎం శ్రీనివాసరావు, ఎం భాస్కరరావు, వైవివిఎస్ కుమార్, జేమ్స్, డిఎస్పి మురళీమోహన్, జాతీయ రహదారుల సహా ఇంజనీర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఏది ఉత్తమ చారిత్రక నవల?

కొన్ని సంవత్సరాల క్రితం ఓ పాత పుస్తకాల షాపులో కురుతలైన్ హైదర్ అనే రచయిత్రి ఉర్దూలో రాసిన ‘ఆగ్ కా దర్యా’ అనే నవల తెలుగు అనువాదం ‘అగ్నిధార’ చదువుతుంటే ఆ పుస్తకంలో మార్జిన్స్‌లో ఒకచోట కనిపించిన మాట. గతాన్ని తలుచుకొని వగచడం అని అనుకోవచ్చు దాని అర్థం. తెలుగులో చారిత్రక నవల గురించి ఆలోచించినప్పుడు నాకు ఇదే మాట గుర్తు వస్తుంది. అసలు చారిత్రక నవల అంటే ఏంటి? దాని అవసరం ఏంటి? అని ఒక చరిత్ర విద్యార్థిగా నన్ను నేను ప్రశ్నించుకున్నప్పుడు? చరిత్ర అంటే మానవాళి చేసిన ఓ గొప్ప ప్రయాణం తాలుకూ కథ అనిపిస్తుంది. దానిని తెలుసుకోవడానికి అకడమిక్ చరిత్ర పుస్తకాలు ఇబ్బడి ముబ్బడిగా దొరుకుతాయి. కానీ, చరిత్ర పుస్తకాలతో వచ్చిన సమస్య ఏంటంటే అవన్నీ సంవత్సరాలు, తేదీలు, సంఘటనలుగా విభజించబడిన ఒక బోరింగ్ సబ్జెక్టుగా కనిపిస్తుంది. అలాంటప్పుడు సామాన్యజనాలకి లేదా పాఠకులకి చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి చారిత్రక నవలలు, సినిమాలు చాలా ఉపయోగపడతాయి. అయితే ఈ సందర్భంలో సినిమాలని పక్కనపెట్టి నవలల గురించి మాట్లాడుకుంటే తెలుగులో చారిత్రక నవల అనగానే మొదటగా అడివి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహశాస్త్రి, ముదిగొండ శివప్రసాద్ పేర్లు గుర్తొస్తాయి. అయితే వీళ్ళందరి రచనల్లోనూ ఉండే ఒక లక్షణం? గతకాలపు వైభవాన్ని, మనం కోల్పోయిన గొప్ప జీవితాన్ని మనకు అంటే పాఠకులకు ఒక విధంగా చూపిస్తూ పాఠకులకు కొంత మైమరపునూ, “అయ్యో, ఆ కాలంలో మనం లేకపోయామే” అన్న బెంగనూ కలిగించే విధంగా ఉంటాయి. చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి ఈ తరహా నవలలు మొదట్లో కొంత ఉపయోగపడ్డా, ఇవే చరిత్ర అనుకొని పొరబడే ప్రమాదం కూడా ఉంది. గోనగన్నారెడ్డి గజదొంగగా మారి రుద్రమదేవికి సాయం చేశాడని నేను చాలాకాలం నమ్మాను. అది అడివి బాపిరాజు గారి చమత్కారం అని తర్వాత తెలిసింది. ఒకనాటి తెలుగు పాఠకులందరికీ గుర్తు ఉన్న చారిత్రక నవల తెన్నేటి సూరి ‘చంఘిజ్‌ఖాన్’. ఆ నవల ఆంధ్రపత్రికలో సీరియల్‌గా వస్తున్నప్పుడు, ఎవరో పాఠకులు అడిగారట “నువ్వు చంఘీజ్ ఖాన్ కథ రాస్తున్నావా? లేదా వారం వారం ఈ దేశంలో జరిగే రాజకీయాలు రాస్తున్నావా?” అని. మంగోలియా ప్రజలకు తెలుగువారి జీవన విధానం గురించి ఏమీ తెలిసి ఉండకపోవచ్చు గానీ తెలుగు పాఠకులకి మధ్యయుగాల నాటి మంగోల్ ప్రజల జీవన విధానం గురించి చాలా బాగా తెలుసు అంటే అది తెన్నేటి సూరి గొప్పతనం అనే చెప్పుకోవాలి. ఈ మధ్య వేరే భాషలకి చెందిన కొన్ని విశిష్టమైన చారిత్రక నవలల తెలుగు అనువాదాలు చదివాను. వాటిలో ముఖ్యమైనవి మరాఠీలో శరణ్ కుమార్ లింబాలే రాసిన ‘సనాతన్’, కన్నడలో వసుధేంద్ర ‘తేజో తుంగభద్ర’, తమిళంలో జయమోహన్ ‘వెళ్లయానై (తెల్ల ఏనుగు)’, రా. ముత్తునాగు ‘సులుంతీ’ నవలలు. వీటిలో ‘సనాతన్’ నవల మహారాష్ట్ర ప్రాంతంలో జరిగిన చరిత్రాత్మక బీమా కోరేగావ్ యుద్ధానికి ముందు ప్రారంభమై, స్వాతంత్ర్యోద్యమం వరకూ నడుస్తుంది. ‘తేజో తుంగభద్ర’ విజయనగర సామ్రాజ్య కాలంలో భారత, యూరోప్ దేశాలను కలిపిన వ్యాపారం నేపథ్యంగా నడుస్తుంది. జయమోహన్ ‘తెల్ల ఏనుగు’ నవల మద్రాస్ నగరం నేపథ్యంలో, 1870లలో బెంగాల్ నుంచి మద్రాస్ వరకూ వ్యాపించిన భయంకరమైన కరువుని కళ్ళకి కట్టినట్టుగా చూపిస్తుంది. రా. ముత్తునాగు ‘సులుంతీ’ నవల 17వ శతాబ్దంలో మధురై నాయకరాజుల పాలనలో అక్కడ తలెత్తిన రాజకీయ పరిణామాలను చూపిస్తూ, మాధవుడు అనే ఓ మంగలి ప్రధాన పాత్రగా నడిచే కథ. ఈ కథ వస్తుపరంగానూ, రచనాపరంగానూ ఎంతో విశిష్టమైనది. వీటన్నింటిలోనూ పాఠకుడు తనని తాను చూసుకుంటాడు. అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు కాస్త మంచి కాలంలోనే బతుకున్నాం అనే ఓ అవగాహన కలుగుతుంది. ఆ కోవకి చెందిన నవలలు తెలుగులో ఉన్నాయా? అని వెతికితే, నాకు వెంటనే గుర్తు వచ్చేది, బండి నారాయణస్వామి గారి ‘శప్తభూమి’ నవల. పద్దెనిమిదవ శతాబ్దపు రాయలసీమ చరిత్రనూ ప్రజల సుఖదుఃఖాలనూ కళ్లకు కట్టినట్టు చూపించిన నవల అది. నవల చివరిలో కథానాయకుడు బిల్లే ఎల్లప్ప చేసే ప్రాణత్యాగాన్ని పాఠకులు అంత సులభంగా మర్చిపోలేరు. ఈ నవలను పాఠకులు కూడా ఎంతో ఆదరించారు. మళ్ళీ అదే రచయిత నుంచి చరిత్రలో మరికొంత వెనక్కి వెళ్ళి రాసిన నవల ‘కడపటి యుద్ధం’. విజయనగర సామ్రాజ్య పతనానికి కారణమైన ‘కడపటి యుద్ధం’, చరిత్రలో ‘తళ్ళికోట యుద్ధం’గా, ‘రక్కసి తంగడి యుద్ధం’గా పేర్కొన్న యుద్ధం. యుద్ధానికి ముందు విజయనగర పట్టణం లోపల, ఆ కాలపు అంతఃపురాల నేపథ్యంగానే కాక, పంచమవాడలు, వేశ్యావాటికలు, వర్తకబజారులు, రాజులు, బంటులు, బానిసలు సానులు, వ్యాపారులు ప్రధాన పాత్రలుగా ఎంతో ఆసక్తికరంగా ఆరువందల పేజీల నిడివితో రచయిత మనల్ని చెయ్యి పట్టుకొని తనవెంట ఆ కాలానికి తీసుకుపోతారు. ఇలాంటివే తెలుగులో మరికొన్ని రచనలను ఉదహరించుకోవచ్చు. పండరంగని అద్దంకి శాసనం ఆధారంగా కరణం బాలసుబ్రమణ్యం పిళ్లె రాసిన ‘బోయకొట్టములు పండ్రెండు’ మంచి చారిత్రక నవల. చాళుక్యుల, పల్లవుల రాజకీయాల మధ్య ఒక చిన్న రాజ్యం ఎలా నలిగిపోయింది, అసలు ఒక రాజ్యం ఎలా పుడుతుంది, దాని నిర్మాణం ఎలా జరుగుతుంది, అభివృద్ధి ఎలా జరుగుతుంది, అలాగే ఎలా పతనం అవుతుందనే అంశాలను ఈ నవలలో రచయిత ఎంతో నేర్పుతో వివరిస్తారు. చారిత్రక కథల సంకలనాలు తెలుగులో అరుదు. ప్రస్తుత కాలంలో తెలుగులో చారిత్రక కాల్పనిక రచనకి ఎంతో కృషి చేస్తున్న రచయిత సాయి పాపినేని. ఆయన రాసిన ‘ఆంధ్రపథం’ తెలుగువారి అందరి ఇళ్లలోనూ ఉండదగ్గ పుస్తకం. నేటి తరం యువతకి అసలు ఒక జాతిగా తెలుగువారి మూలాలను బృహత్శిలాయుగం నుంచి 1953లో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకూ రకరకాల కాలాలలో, దాదాపుగా ప్రాంతానికి ఒక కథ చొప్పున రాసిన అద్భుతమైన రచన ఇది.

## మంత్రి అనగాని సత్యప్రసాద్‌పై వైసీపీ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ విశాఖ బీసీ సంఘం నాయకులు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నిరంతర శ్రామికుడు నిత్యం ప్రజల్లో ఉండే మనిషి గీత కులాలు వంటి వెనుకబడిన కులం నుంచి వచ్చి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా తనదైన ముద్రను వేస్తూ పేద ప్రజలను ఆదుకుంటూ ఉన్న మంత్రి అనగాని సత్య ప్రసాద్‌పై వ్యక్తిత్వహరణం చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్న పేర్ని నాని వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్రంలో ఉన్న బీసీ లందరూ వైసీపీ పార్టీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించడం జరుగుతుంది. అగ్రకుల దురాహంకారంతో పేర్ని నాని నీచపు మాటలు బీసీలపై మాట్లాడితే ఊరుకునేది లేదని బీసీ ప్రజానీకం ఇది గమనిస్తుందని త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని తెలియజేయడం జరిగింది. విశాఖపట్నంలో గల బీసీ సంఘాలు బీసీ నాయకులు పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేసి మంత్రి అనగాని సత్యప్రసాద్ కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి పేర్ని నాని వెంటనే క్షమాప చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆపోజిట్‌లో గల బిసి సంఘ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ బీసీ సీనియర్ నాయకులు అత్తిలి శంకర్రావు దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు గౌడ్ యాత విశాఖ గీత సంక్షేమ కులాల సంఘ అధ్యక్షుడు మేడిశెట్టి రమణ, పంపాన రాంబాబు (జ. సెక్రటరీ) నకరబోయిన అప్పలనాయుడు (వైస్ ప్రెసిడెంట్) తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్య సింహ తొలి పూజ

### - ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్య సింహ తొలి పూజ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 63వ వార్డు, చింతల్ లోవ గ్రామంలో శనివారం జెర్రిపోతుల నూకరాజు జ్ఞాపకార్థం గత 14 సంవత్సరాల నుంచి జరిగే తీర్థ మహోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మౌర్య సింహ పాల్గొన్నారు. అమ్మవారికి తొలి పూజ నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు తనయులు మౌర్య సింహ పాల్గొని భారీ గజమాలవేసి తొలి పూజ నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ గల్లా చిన్న కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమ అనంతరం తీర్థ మహోత్సవాల్లో పాల్గొని యువతని ఉత్సాహపరిచారు. ముఖ్య అతిథి మౌర్యసింహ మాట్లాడుతూ గ్రామదేవత పండుగ గత 14 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త జెర్రిపోతుల నర్సింగరావు తండ్రిని స్మరిస్తూ (జ్ఞాపికంగా) చేస్తున్న ఈ వేడుక భవిష్యత్తులో మరింత వైభవంగా జరపాలని, అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామస్తులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గల్లా చిన్న, వైకాపా పరిశీలకులు పుండి మల్లేశ్వర రావు, సిపిఎం పెంటారావు, ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త జెర్రిపోతుల నర్సింగరావు, తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ గుడాల కృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుక్కాల కృష్ణ, బాబురావు, యాదవరావు, యూత్ నాయకులు పోళాయి రాజు, తదితరులు, నరిన్ కుమార్, పాల్గొన్నారు.

## డెస్క్ జర్నలిస్ట్ కిషోర్ కుటుంబానికి ఆర్థిక సహాయం


### - 1,03,000 అందించిన ఆంధ్రప్రభ కుటుంబ సభ్యులు

### - భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రభ తెలుగు జాతీయ దినపత్రికలో డస్క్ జర్నలిస్టుగా సుదీర్ఘకాలం పాటు సేవలు అందించిన పి. కిషోర్ కుమార్ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందారు. అప్పటివరకు అందరితోనూ సరదాగా కలిసి మెలిసి తిరిగే కిషోర్ అనుకోకుండా కన్నుమూసారు. కిషోర్‌కు భార్య స్రవంతి ఇద్దరు పిల్లలు కలిగి ఉండగా కుమారుడు సాయి భాస్కర్ (తొమ్మిదవ తరగతి) కుమార్తె గాయత్రి (ఆరో సంవత్సరం) విద్యాభ్యాసం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిషోర్ ను ఎంతో కొంత ఆదుకోవాలని భావించి ఆంధ్రప్రభ కుటుంబ సభ్యులు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మిత్రులంతా కలిసి 1,03,000 ఆర్థిక చేయూతను అందించారు. అలాగే హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రభ ట్రస్ట్ తరపున సీజీఎం పసునూరి భాస్కర్. 15000 అందించారు. జిఎం గంజి వెంకటేశ్వర్లు 10000. ఆర్థిక సహాయం చేశారు. ఈ మొత్తాన్ని శనివారం విజయనగరంలో ఉన్న కిషోర్ కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రభ గ్రూప్ సంస్థల రీజనల్ కోఆర్డినేటర్ ఉమ్మడి విశాఖ బ్యూరో చీఫ్ గంట్ల శ్రీనుబాబు, అసిస్టెంట్ మేనేజర్ చిరికి దేవుడు నాయుడు, విజయనగరం జిల్లా బ్యూరో చీఫ్ బిజిఆర్ పాత్రో, స్టాఫ్ ఫోటో జర్నలిస్టు పీ. నగేష్ బాబు డిజిటల్ మీడియా ప్రతినిధి కింతాడ మదన్ తదితరులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుటుంబ సభ్యులుకు అండగా ఉంటామని వీరంతా ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో కూడా తమ పరిధి మేరకు సహాయం అందిస్తామన్నారు. కిషోర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం ఆంధ్రప్రభ కుటుంబ సభ్యులకు మరియు సంస్థ సీజీఎం జనరల్ మేనేజర్ భాస్కర్ వెంకటేశ్వర్లు తదితరులకు గంట్ల. శ్రీనుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కొద్ది నెలల క్రితం మృతి చెందిన ఆంధ్రప్రభ సర్కులేషన్ మేనేజర్ రావు గారి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రభ కుటుంబ సభ్యులు లక్ష మొత్తం. ఆర్థిక సహాయం అందించారు. కోవిడ్‌లో సైతం పలువురికి సహాయం అందించినట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. ఒకరికి ఒకరు సహాయం చేసుకున్నప్పుడే అందరు కుటుంబాలకి భరోసా కలుగుతుంది అన్నారు.

## నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు – లక్షల్లో ఫేక్ నోట్లు స్వాధీనం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ రైల్వే స్టేషన్‌లో నకిలీ కరెన్సీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ సంయుక్తంగా నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నకిలీ కరెన్సీ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుంచి 200 రూపాయల నోట్ల రూపంలో మొత్తం రూ. 3.32 లక్షల విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన నితీశ్ కుమార్, ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన గురు సునీల్ కుమార్‌లుగా గుర్తించారు. నిందితులను విచారించగా.. హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయ మైనట్లు తెలిపారు. రూ. 50 వేల అసలు కరెన్సీకి మూడింతల (రూ. 1.50 లక్షలు) విలువైన నకిలీ కరెన్సీ ఇచ్చేలా సదరు వ్యక్తితో ఒప్పందం కుదిరింది. నిందితులు ప్రధానంగా కోడిపం దేలను టార్గెట్ చేసుకున్నారు. ఆ పందేల్లో చాలా మంది నకిలీ కరెన్సీని ఉపయోగిస్తారని భావించి, అక్కడ చలామణి చేసేందుకు ప్లాన్ చేశారు. అయితే కోడిపందేల్లో నకిలీ కరెన్సీ చలామణి కాకపోవడంతో విశాఖపట్నంలో ఓ వ్యక్తికి ఇచ్చేందుకు వచ్చారు. రైల్వే స్టేషన్‌లో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో అడ్డంగా దొరికిపోయారు. ఆ ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు.. మరిన్ని వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు సమాచా రం. ఈ వ్యవహారంపై జీఆర్‌పీ సీఐ ధనుంజయ నాయుడు మీడియాతో మాట్లాడారు. రైళ్లలో స్మగ్లింగ్, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని.. ప్రజలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి రూ. 5 లక్షలు విరాళం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణానికి గానూ గ్రామానికి చెందిన యర్రంశెట్టి శివ రూ. 5 లక్షలు విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ ఫామ్‌ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్‌లకు అందజేశారు. శనివారం అచ్చం పేట గ్రామంలోని ఎమ్మెల్యే ఇంటివద్దకు శివ బృం దం చేరుకొని ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఫారంను అందజేశారు. ఈ నిధులను కళ్యాణ మండప నిర్మాణానికి పారదర్శకంగా, భద్రంగా వినియోగించేందుకు చర్యలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ సంస్కృతి పరిరక్షణతో పాటు, గ్రామాభివృద్ధికి దీర్ఘకాల ప్రయోజనం చేకూర్చేలా యర్రంశెట్టి శివ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉండూరు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం డిసి కొప్పిరెడ్డి వీరాస్వామి, తెదేపా గ్రామ ప్రెసిడెంట్ పేపకాయల బుర్రాజు, ఎంపీటీసీ సలాది శ్యామల తాతాజీ, జనసేన పార్టీ ప్రెసిడెంట్ కొప్పుల వాసు, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ వెన్నపు సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు బత్సల గంగాధర్, పేపకాయల నాగబాబు, బత్సల రాజుబాబు, బాలాజీ, సింగినిడి సన్యాసరావు, మేడిశెట్టి మహేంద్ర, మసిముక్కుల కొండలరావు, మీసాల వెంకటేష్, సింగినిడి బుజ్జి, సూరి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలి...!

### - స్వచ్ఛ ఆంధ్ర వాహనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** చెత్తను అందించి నిత్యావసరాలు పొందటం ద్వారా గ్రామాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పిలుపునిచ్చారు. పెద్దాపురం నియోజకవర్గం పరిధిలోని సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో ఉన్న స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప వారి క్యాంపు కార్యాలయం వద్ద “స్వచ్ఛ ఆంధ్ర” వాహనాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) లు శనివారం ప్రారంభించారు. సామర్లకోట, పెద్దాపురం మండల ప్రజా పరిషత్ అధికారులు కే హిమామహేశ్వరి, కెవి సూర్యనారాయణల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో కూటమి ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప, డీసీసీబీ చైర్మన్ బాబులు మాట్లాడుతూ గ్రామాల్లోకి ఈ స్వచ్ఛంద్ర రథాలు వెళ్లి చెత్త సేకరించి దానికి అనుగుణంగా చెత్త ఎన్ని కిలోలు ఇస్తే దానికి బదులుగా నిత్యవసరకులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకుని పరిశుభ్ర వాతావరణంలో భాగస్వాములు కావాలాన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ జనసేన, తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకు వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలోని ఒక ప్రైవేట్ బ్యాంక్ రికవరీ వేధింపులు తాళలేక సామర్లకోట సాయి నగర్‌కు చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సామర్లకోటకు చెందిన కరణం ఉమామహేశ్వరావు (44) రికవరీ బ్యాంకు ఏజెంట్లు వేధింపులు తాళలేక ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. సామర్లకోట పట్టణంలోని ఒక ప్రైవేట్ బ్యాంక్ ఎనిమిది నెలల క్రితం రూ. 8 లక్షల రుణం మంజూరు చేసింది. నెల రోజులు ఆర్థిక ఇబ్బందులతో కిస్తీలు చెల్లించలేదు. దీంతో బ్యాంకు ప్రతినిధులు శుక్రవారం సాయంత్రం ఉమామహేశ్వరరావు ఇంటికి వెళ్లి తీసుకున్న రుణం మొత్తం చెల్లించాలని పట్టుపట్టారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఉన్న మహేశ్వరరావు శనివా రం తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకొని మృతి చెం దాడు. ఈయనకు కాలేజీలు చదువుతున్న ఇద్దరు కుమార్తెలు, భార్య, వృద్ధాప్యంలో ఉన్న తల్లి ఉండగా వారు అనాథలుగా మిగిలారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకొని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# 'పురుష:'.. వాయిస్‌తో కీరవాణి మ్యాజిక్




'పురుష:'.. టైటిల్‌తోనే మంచి బజ్ క్రియేట్ చేసిన ఆ మూవీ.. రిలీజ్‌కు సిద్ధమవుతోంది. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఆ సినిమా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై బత్తుల కోటేశ్వరరావు నిర్మిస్తుండగా.. ఆ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా తెలుగు తెరకు పరిచయం కానున్నారు. దర్శకుడిగా వీరు ఉలవల వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికే ఆయన మళ్లీ రావా, జెర్సీ, మసూద చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేయగా.. ఇప్పుడు పురుష: మూవీతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. పవన్ కళ్యాణ్‌తోపాటు సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వెన్నెల కిషోర్, వీటీవీ గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ ముఖ్యపాత్రల్లో యాక్ట్ చేస్తున్నారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ నటిస్తుండగా.. గబి రాక్, అనైరా గుప్తా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఇటీవల వచ్చిన టీజర్ కూడా ఫుల్ కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు సినిమా నుంచి థీమ్ సాంగ్ విడుదలై అందరినీ మెప్పిస్తోంది. జాలి పడేదెవ్వడు.. మగాడి మీద జాలి పడేదెవ్వడు అంటూ సాగే పాటను సోమవారం విడుదల చేశారు మేకర్స్. భర్త-భార్యల మధ్య జరిగే మాటల తూటాలు, మనసులో దాచుకున్న బాధలు, మగవారి భావోద్వేగాలను సరదాగా, సున్నితంగా చూపించే ప్రయత్నం ఆ పాటలో కనిపిస్తుంది. ముఖ్యంగా సాంగ్ వినగానే నవ్వు తెప్పిస్తూనే.. అదే సమయంలో ఆలోచనలు కూడా రేకెత్తిస్తోంది. అయితే ఆ పాటకు పాటకు ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి స్వయంగా పాడడం ప్రత్యేక ఆకర్షణ. ఆయన గాత్రంలోని అనుభూతి, మృదుత్వం పాటకు కొత్త ప్రాణం పోశారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. మెయిన్‌గా అటు వ్యంగ్యం, ఇటు భావోద్వేగం రెండింటినీ సమానంగా డీల్ చేస్తూ, వినేవారి మనసులో పాట ఎప్పటికీ నిలిచిపోయేలా కీరవాణి పాడారు. సంగీత దర్శకుడు శ్రావణ్ భరద్వాజ్ సింపుల్‌గా కానీ హృద్యంగా ట్యూన్ అందించారు.

లిరిక్స్ కు ప్రాధాన్యం ఇచ్చేలా స్వరాలను రూపొందించారు. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ మరో హైలైట్ గా నిలిచాయి. భర్త-భార్యల మధ్య ఉండే అంచనాలు, అసంతృప్తులు, చిన్నచిన్న గొడవలను సరదాగా చెప్పిన తీరు ఆకట్టుకుంటోంది. కథను ముందుకు తీసుకెళ్లేలా పాట సాగుతూనే, కీలక విషయాలు బయట పెట్టకుండా మేకర్స్ జాగ్రత్త పడ్డారని చెప్పాలి. ఏదేమైనా ఇప్పుడు సాంగ్ ఆకట్టుకుంటుండగా.. మూవీ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ట్రెండీ దుస్తుల్లో మెస్మరైజ్ చేస్తున్న దిశా పటానీ!



ఇటీవల కాలంలో హీరోయిన్స్ తమ ఉనికిని చాటుకోవడానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారు. అందులో భాగంగానే కొంతమంది గ్లామర్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేయగా.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి అభిమానులను మెస్మరైజ్ చేస్తున్నారు. మరికొంత మంది అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్‌ను పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇకపోతే తమ అందాలతో ఆకట్టుకోవడమే కాకుండా మ్యాగజైన్ కవర్ పేజీలపై కూడా దర్శనమిచ్చి అటు గ్లోబల్ స్థాయిలో క్రేజ్ సొంతం చేసుకుంటున్నారు. అలాంటి వారి జాబితాలోకి ఇప్పుడు దిశాపటానీ కూడా చేరిపోయింది. ముఖ్యంగా తన అందంతో ఆడియన్స్‌ను ఆకట్టుకునే ఈ చిన్నది తాజాగా కవర్ పేజీపై మెరిసి తన ట్రెండీ దుస్తులతో మరోసారి వార్తల్లో నిలిచింది. మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ఇచ్చిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేయగా.. అవి అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇందులో సింపుల్ లుక్‌లో చాలా ట్రెండీగా కనిపిస్తూ తన అవుట్ ఫిట్ తో ఫ్యాషన్ ఐకాన్‌గా మారింది. ప్రస్తుతం కవ్వించే కళ్ళతో మత్తెక్కించేలా మాయ చేస్తూ.. తన ట్రెండీ ఔట్ఫిట్‌తో అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది. వైట్ అండ్ గ్రీన్ కాంబినేషన్లో ఉన్న ఈ ఫ్రాక్ అభిమానులను ఆకట్టుకుంటుంది. మరో ఫోటోలో రెడ్ డ్రెస్‌లో అందాలు ఆరబోస్తూ రెచ్చగొట్టింది. ఇంకొక వైపు బ్లాక్ డ్రెస్సులో మెప్పించింది. అలా భిన్నమైన రకరకాల ట్రెండీ అవుట్ ఫిట్స్‌తో అందరినీ ఆకట్టుకుంది దిశా పటాని. మొత్తానికైతే దిశా పటానీ పంచుకున్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా ఫాలోవర్స్ ఈమె అందానికి ముగ్ధులు అవుతున్నారు. అంతే కాదు తమ మనసులోని భావాలను కవిత్వాల రూపంలో వ్యక్తపరుస్తూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్‌గా పేరు దక్కించుకున్న పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన లోఫర్ సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత హిందీలో ఎంఎస్ ధోని ది అన్ టోల్డ్ స్టోరీ సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత బాలీవుడ్‌కే పరిమితమైంది దిశా పటాని. అక్కడే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె పలు మ్యూజిక్ వీడియోలలో కూడా కనిపించి సందడి చేసింది.

ఇకపోతే తన అద్భుతమైన నటనతో అవార్డులు కూడా అందుకుంది దిశాపటాని. 2017లో ఈమె నటించిన ఎంఎస్ ధోని ది అన్ టోల్డ్ స్టోరీ సినిమాకి గానూ..బిగ్ స్టార్ ఎంటర్టైన్మెంట్ అవార్డ్స్‌లో భాగంగా మోస్ట్ ఎంటర్టైన్మెంట్ యాక్టర్ అరంగేట్రం విభాగంలో అవార్డు అందుకుంది. అలాగే ఉత్తమ మహిళా అరంగేట్రం విభాగంలో స్టార్ స్క్రీన్ అవార్డు, స్టార్ డస్ట్ అవార్డు, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిలిమ్స్ అకాడమీ అవార్డులను కూడా అందుకుంది. ఇక 2018లో ఈమె నటించిన భాగీ 2 చిత్రానికి గానూ లక్స్ గోల్డెన్ రోజ్ అవార్డు దక్కించుకుంది.


# పాన్ ఇండియా తీసేముందు తస్మాత్ జాగ్రత్త!




కొంతమంది హీరోలు పాన్ ఇండియా సినిమాలంటూ ఎంతో ఆసక్తిగా కనిపిస్తున్నారు. కానీ కథల్ని మాత్రం కొంత మంది స్టార్లు కరెక్ట్‌గా జడ్జ్ చేయలేకపోతున్నారన్నది కొంత నిజం. ఇందులో దర్శకుల వైఫల్యం హీరోలను మించి కనిపిస్తుంది? అన్నది అంతకు మించిన వాస్తవం. ఇటీవలే 'ది రాజాసాబ్', 'అఖండ 2' అనే రెండు సినిమాలు పాన్ ఇండియాలో రిలీజ్ అయ్యాయి. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా మార్కెట్‌లో డిజాస్టర్ చిత్రాలుగా మిగిలాయి. రెండు భారీ అంచనాల మధ్యే రిలీజ్ అయ్యాయి. ప్రత్యేకించి రాజాసాబ్ విషయంలో ప్రభాస్ ఎంత కాన్ఫిడెంట్‌గా లేకపోతే పాన్ ఇండియా రిలీజ్‌పై అంత ధీమాగా ఉంటాడు. ఈ విషయంలో మారుతి రిలీజ్ ముందు వరకూ కాస్త సైలెంట్ గాన ఉన్నా? సరిగ్గా ప్రీ రిలీజ్‌లో ధాటిగా మాట్లాడే సరికి ఇంతకాలం పెదవి దాటని మాట ఆ రోజే దాటిందనుకున్నారంతా. టీమ్‌లో కాన్ఫిడెన్స్ చూసి కొత్తగా ఏదో చేసారనే నమ్మకం ప్రేక్షకుల్లో మొదలైంది. కానీ రిలీజ్ తర్వాతే సీన్ మారిపోయింది. ప్రభాస్ ఇమేజ్ తో భారీ ఓపెనింగ్స్ అయితే వచ్చాయి గానీ బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. విమర్శల పరంగా చూస్తే ఇది ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గ స్టోరీ కాదని మెజార్టీ భాగం అభిప్రాయపడింది. ఇలాంటి సిల్లీ కథలో ప్రభాస్ నటించడం ఏంటి? ప్రభాస్ ఇమేజ్ ఏంటి? మారుతి తీసిన సినిమా ఏంటి? అని అసహనం వ్యక్తమైంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో కాకుండా రీజనల్ మార్కెట్‌లో రిలీజ్ చేసి ఉంటే ఫలితం మేకర్స్ అండ్ కో అనుకున్నట్లు ఉండేదేమో. ప్రభాస్ సరదాగా చేసిన ఓ ప్రయత్నంగా కనిపించేదేమో. అతడి పాన్ ఇండియా ఇమేజ్ ను పక్కనబెట్టి ప్రేక్షకులు ఆస్వాదించేవారేమో. నిడివి పరంగా రెండున్నర గంటల్లో పూర్తి చేయగల్గితే విమర్శలకు పెద్దగా ఆస్కారం ఉండేది కాదేమో అన్న సందేహాలు రిలీజ్ అనంతరం కొంత మంది నిపుణుల నుంచి వ్యకమయ్యాయి. అలాగే బాలయ్యతో బోయపాటి శ్రీను 'అఖండ2'ను పాన్ ఇండియాలో రిలీజ్ చేసినా ఇండియా మాత్రం షేక్ అవ్వలేదు. బాలయ్య ఇమేజ్‌తో ఓపెనింగ్స్ బాగానే వచ్చాయి.

కానీ పాన్ ఇండియాకు ఈ సినిమా కనెక్ట్ అవ్వలేదు. అదే జరిగి ఉంటే ఈ సినిమా 300 కోట్లపైనే వసూళ్లు రాబట్టాలి. రొటీన్ యాక్షన్ చిత్రంగా తేలిపో యింది. హిందుత్వం కాన్సెప్ట్ తో బోయపాటి పాన్ ఇండియాకి కనెక్ట్ చేయాలనుకున్నారు. కానీ కంటెంట్ వీక్‌గా ఉండటం సహా బాలయ్య పాత్రలో డోస్ ఓవర్‌గానూ అనిపించింది. దీంతో పాన్ ఇండియాలో విమర్శలు తప్పలేదు. అదే ఈ చిత్రాన్ని రీజనల్ మార్కెట్‌కి పరిమితం చేసి ఉంటే 'అఖండ' తరహాలో బాక్సాఫీస్‌ని షేక్ చేసేదే. రీజనల్ మార్కెట్‌లో సిని మాకు డివైడ్ టాక్ వచ్చింది. పాన్ ఇండియాలో రిలీజ్ అవ్వ డంతో రకరకాల రివ్యూలు సినిమాపై ప్రభావాన్ని చూపించాయి. పాన్ ఇండియా సినిమాలు తీయాలనుకునే దర్శకులు పూర్తిగా థాట్ ప్రోసస్ మార్చాలి. కంటెంట్ యూనివర్శల్‌గా ఉండాలి. పాయింట్ పాతదే అయినా ట్రీట్మెంట్ వినూత్నంగా ఉండాలి. పాన్ ఇండియా మార్కెట్‌కు ఎంత వరకూ కనెక్ట్ అవుతుందో పూర్తి అవగాహన కలిగి ఉండాలి. స్టోరీ సహా స్క్రీన్ ప్లేతో మ్యాజిక్ చేయగలగాలి. అలా చేయలేమంటే అనీల్ రావిపూడిలా రిజనల్ మార్కెట్లో సినిమాలు చేయాలి.

# 'డేవిడ్ రెడ్డి'గా మంచు మనోజ్ ఊరమాస్




చాలా కాలం తర్వాత రాకింగ్ స్టార్ మంచు మనోజ్ వెండితెరపై ఒక సాలిడ్ ఇంపాక్ట్ చూపించడానికి రెడీ అయ్యారు. ఇప్పటివరకు మనోజ్ సినిమాల్లో ఒక రకమైన ఎనర్జీ ఉండేది, కానీ ఈసారి మాత్రం కంప్లీట్ మేకోవర్ తో కనిపిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ అయ్యింది. 'డేవిడ్ రెడ్డి' అనే పవర్ ఫుల్ టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా పోస్టర్ చూస్తుంటే మనోజ్ ఈసారి బాక్సాఫీస్ దగ్గర గట్టిగానే వేట మొదలుపెట్టేలా ఉన్నారు. ఈ ఫస్ట్ లుక్‌లో మంచు మనోజ్ కనిపిస్తున్న తీరు అందరినీ సర్‌ప్రైజ్ చేస్తోంది. ముఖం నిండా నలుపు రంగు పూసుకుని, భుజంపై ఇనుప ముళ్ల కంచె చుట్టిన కర్రతో కనిపిస్తున్న మనోజ్ లుక్ చాలా ఇంటెన్సిటీగా ఉంది. గడ్డం, సీరియస్ లుక్ చూస్తుంటే ఇందులో మనోజ్ ఒక 'రూత్ లెస్' క్యారెక్టర్‌లో కనిపిస్తారని అర్థమవుతోంది. హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. మనోజ్ బాడీ లాంగ్వేజ్ లో వచ్చిన ఈ భారీ మార్పు చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. నిజానికి ఇది ఒక పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ స్పెక్టాకిల్. 1897 నుండి 1920 మధ్య కాలంలో బ్రిటిష్ కాలనీల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. బ్రిటీష్ వారి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే ఒక వీర యోధుడి చుట్టు ఈ కథ తిరుగుతుంది. కేవలం తెలుగులోనే కాకుండా హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా ఈ సినిమాను రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమైంది. నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోతుకూరి సంయుక్తంగా వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కంటెంట్ పరంగా చాలా స్ట్రాంగ్‌గా ఉండబోతున్న ఈ సినిమాలో మరియా రియాబోషాప్కా హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే ఆర్. పార్థిబన్, కాంచన వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా వస్తున్న 'డేవిడ్ రెడ్డి' కోసం మనోజ్ తన బెస్ట్ ఇస్తున్నట్లు పోస్టర్ చూస్తేనే క్లారిటీ వచ్చేసింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో పీరియడ్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. దానికి తోడు మనోజ్ లాంటి టాలెంటెడ్ యాక్టర్ ఒక ఇంటెన్స్ రోల్‌లో రావడం సినిమాకు పెద్ద ప్లస్.

హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమాను ఎక్కడా తగ్గకుండా తెరకెక్కిస్తున్నారు. చాలా ఏళ్లుగా మనోజ్ నుంచి ఒక పక్కా యాక్షన్ సినిమా కోసం వెయిట్ చేస్తున్న ఆడియన్స్‌కు 'డేవిడ్ రెడ్డి' ఒక పర్ఫెక్ట్ ట్రీట్ అయ్యేలా ఉంది. 'డేవిడ్ రెడ్డి' ఫస్ట్ లుక్ తోనే సోషల్ మీడియాలో భారీ బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యింది. నేటి జనరేషన్ ఆడియన్స్‌కు నచ్చేలా రా అండ్ రఫ్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతోందని మేకర్స్ హింట్ ఇచ్చారు. మంచు మనోజ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ సినిమా ఒక గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ట్రేడ్ వర్గాలు కూడా అంచనా వేస్తున్నాయి. మరి ఈ 'రూత్ లెస్' డేవిడ్ రెడ్డి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తారో చూడాలి.

# ములుముడి బస్టాండ్ సెంటర్ పబ్లిక్ టాయిలెట్ల పరిశీలన

**- కమిషనర్ వాసు బాబు, డిప్యూటీ మేయర్ ఇంతియాజ్, కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోటమిట్ట మున్సిపల్ స్కూల్ నందు విద్యార్థులకు టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని టాయిలెట్లను పరిశీలించి, అవిశుభ్రంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేయడంతో పాటు, అవసరమైన సామగ్రి అందుబాటులో ఉందో లేదో పరిశీలించడం జరిగింది. అనంతరం నెల్లూరు సిటీ 47వ డివిజన్ పరిధిలోని ములుముడి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న స్వచ్ఛ పబ్లిక్ టాయిలెట్లను మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, డిప్యూటీ మేయర్ ఇంతియాజ్ మరియు 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ పరిశీలించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా నిర్వహించబడుతున్నాయా లేదా అని పరిశీలించి, అక్కడ ఏవైనా అవసరమైన వస్తువులు ఉంటే వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కోటపాటి రాజా, వేలూరు రాజా, అద్దంకి చంద్ర,ఎిఆఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహంకాళి సురేంద్ర, సెక్రటరీలు దువ్వూరు నరేంద్ర, గిరిధర్, రామిశెట్టి గిరిబాబు, పిల్ల ప్రసాద్, మేడా శీను, ఆర్కాట్ శీను, తాళ్లపాక చంద్ర, మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఉమెన్నహి వేగం, జాకీర, మహిళా టీం ప్రెసిడెంట్ చైతన్య, వైస్ ప్రెసిడెంట్ సునీత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి ఇంటా సంతోషం

**- సోమరాజుపల్లిలో 78 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ - విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభం - సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన - ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయల పనులు - త్వరలో కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ నేత్ర సేవలు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సీఎం చంద్రబాబు నాయుడు గారి పాలనలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం ఇందుకూరుపేట మండలం సోమరాజుపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్, అలాగే 78 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో వారు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న విపిఆర్ దంపతులకు టిడిపి నాయకులు దేవి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్ ను, స్వచ్ఛ సర్వేక్షన్ మొబైల్ వ్యాన్ ను, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికేనన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో సంతోషం కనిపిస్తోందని చెప్పారు. జిల్లాలో 190 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, అన్ని ప్లాంట్ల నిర్వహణ కూడా విపిఆర్ ఫౌండేషన్ చూస్తోందన్నారు. అన్ని వాటర్ ప్లాంట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో 25 వాటర్ ప్లాంట్‌లు పెట్టామని, అవసరమైన ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల విపిఆర్ నేత్రను ప్రారంభించి గ్రామీణులకు కంటి పరీక్షలు చేస్తున్నామన్నారు. త్వరలోనే కోవూరులో కూడా ఈ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి విపిఆర్ నేత్ర బస్సు వస్తుందని, ప్రజలు సద్వినియోగం చేయించుకోవాలన్నారు. ఉదయగిరిలో నాలుగు మండలాల్లో ఇప్పటివరకు 17 వేల మందికి కంటి పరీక్షలు చేశామని, 9 వేల మందికి అద్దాలు అందించామన్నారు. నడవలేని ఎంతో మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్స్ అందించామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సోమరాజుపల్లి గ్రామస్తుల కోసం ఏదైనా చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఈరోజు 32 లక్షలతో పంచాయతీ భవనం, 32 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు గారు పాలన చేస్తున్నారని వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ప్రజలకు ఏం అవసరమో అవి అందజేస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం, మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేస్తున్నారన్నారు. రైతుల ఇబ్బందులు తొలగించేలా ల్యాండ్ యాక్ట్ ను రద్దు చేశారన్నారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్సకారసేవలో పథకం కింద మత్స్యకారులకు 20 వేలు అందించారన్నారు. ట్రూ డౌన్ పేరుతో ప్రభుత్వం విద్యుత్ యూనిట్‌పై 13 పైసలు తగ్గించిందని పేర్కొన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమన్నారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రంలో విద్యాశాఖ అభివృద్ధి చెందుతోందన్నారు.

ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యని చెప్పారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి వేమిరెడ్డి దంపతులు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, మీావీజు డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి చంద్రబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు భూమిని కేటాయించండి.... గుడి నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు

**- లింగసముద్రం గిరిజనులు తహసీల్దార్‌కు వేడుకోలు**



**డక్కిలి, (రాజధాని వార్తలు):** డక్కిలి మండలంలోని ఎగువ లింగ సముద్రం గ్రామ చెందిన యానాది కాలనీకి ఆనుకుని ఉన్న సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూమిని దేవుడు గుడి అభివృద్ధి కొరకు లీజు ప్రాతిపదికన కొందరికి అప్పజెప్పి వచ్చిన డబ్బుతో గుడిని అభివృద్ధి చేద్దామన్న తీర్మానం చేసుకున్నారని అలా ప్రభుత్వ భూమిని ఇతరులకు అప్పచెపితే భూమిని ఆనుకుని జీవిస్తున్న గిరిజనలు వంద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతామని శనివారం డక్కిలి తహసిల్దార్ కార్యాలయంలో వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువ లింగసముద్రం గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆనుకుని సుమారు 100 కుటుంబాలు గిరిజనులు, మరో వంద కుటుంబాలు వెలమలు ఇతరులు ఉన్నారని, అందరికీ పశువులు, గొర్రెలు, మేకలు పెంపకం, వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నామన్నారు. ప్రజా అవసరాల కోసం ఆ భూమిని ఇప్పుటి వరకు వాడుకుంటున్నామని, కొత్త గృహ నిర్మాణాల కోసం భూమి అవసరం కూడా ఉందన్నారు. వర్షాకాలంలో పశువులు జీవాలు ఆ భూమిలోనే ఉండే పరిస్థితి ఉందన్నారు. గ్రామ పెద్దలు కొందరు ఏకపక్షంగా భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, గుడి అభివృద్ధి కొరకు భూమి అవసరం అనుకుంటే 12 ఎకరాల్లో ఆరు ఎకరాలు గిరిజనలకు ప్రజా ప్రయోజనాల కొరకు కేటాయించాలని వారు తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించిన అర్జీలో పేర్కొన్నారు. దీనిపై తాహిశీల్దార్ ను వివరణ కోరగా క్షేత్ర పరిశీలన జరిపి గ్రామస్తులు, ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చికోలు మునేంద్ర, పిగిలి శ్రీను, పంతగిరి సురేంద్ర, గోపి దేశి రవివర్మ, మేకల శ్రీనివాసులు, పాలూరు వేమయ్య, తిరుపతి గణేష్ తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తుకు యుటిఎఫ్ భరోసా



**చేజర్ల, (రాజధాని వార్తలు):** చేజర్లలోని యూటీఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ చేజర్ల మండల శాఖ ఆధ్వర్యంలో ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, దాతల సహకారంతో సేకరించిన నిధులను నిరుపేద విద్యార్థుల విద్యా ఖర్చులకు వినియోగిస్తూ యుటిఎఫ్ భరోసా కల్పిస్తోంది. ఈ సందర్భంగా మండల తహశీల్దారు ఆర్.మస్తానయ్య యుటిఎఫ్ ను అభినందించి తన వంతుగా రూ.15 వేల ఆర్థిక సహాయం ప్రకటించి అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, డిప్యూటీ తహశీల్దారు, ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా–మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో రాజీ పడొద్దు - అధికారులకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడొద్దని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారమే పరమావధిగా ముందుకు సాగాలని సూచించారు. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం శాఖల వారీగా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు.దొంతాలి డంపింగ్ యార్డులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అటవీశాఖ అడ్డంకులపై డీఎఫ్ ఓ తో చర్చించారు.సత్వరం పరిష్కరించి ఆటంకాలు తొలగించాలని ఆదేశించారు.అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ళ పనుల్లో వేగంపెంచాలని సూచించారు.జూన్ నాటికి పనులు పూర్తి చేసి అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇళ్ళు అందచేయాలని ఆదేశించారు.ప్రజాదర్బార్‌లో వస్తున్న అర్జీల పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు .పోలీస్ ,రెవెన్యూ,సివిల్ సప్లైస్ ,మైనింగ్,ఇరిగేషన్ శాఖల అధికారులతో కీలక అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేసారు.సమీక్షలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ,ఎస్పీ అజితా వేజెండ్ల,జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఆర్డీఓ అనూషా,కమిషనర్ నందన్,డీఎఫ్ఓ మహబూబ్ బాషా,టిడ్కో ఎస్ఈ మహేష్,ఇరిగేషన్ శాఖ ఎస్ఈ నాయక్,మైనింగ్ డీడీ శ్రీనివాసరావు,సివిల్ సప్లైస్ ఏఎస్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# “అధికారం కోరుకునేది మీసేవ కొరకే పూజితమ్మ”









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా, గాంధీనగర్ లోని ఆర్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో సర్వేపల్లి నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం మరియు పార్టీ కమిటీల అవగాహనా సమావేశంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు మరియు కమిటిల ఏర్పాటు, టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు మద్దెల గురు మూర్తి, తిరుపతి పార్లమెంట్ పరిశీలకులు ఇంచార్జ్ మరియు రాజ్య సభ సభ్యులు మేడారఘునాథ్ రెడ్డి శాసన మండలి సభ్యులు శ్రీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి పాల్గొన్న వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మపూజితమ్మ ప్రసంగానికి భారీ స్పందన– గ్రామ స్థాయిలో జగనన్న సైన్యాన్ని సిద్ధం చేసుకుంటున్నాం, గ్రామ కమిటీల ద్వారా క్రింది స్థాయి నుండి పార్టీని బలోపేతానికి కృషి చేద్దాం– జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించారు– వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధికారంలో లేకపోయినా ధైర్యంగా బయటకు వచ్చి చేసిన కార్యక్రమాల గురించి చెబుతున్నారు, టిడిపి వాళ్ళు చేసింది ఏమి లేక చెప్పుకోలేకున్నారు– నా తండ్రిని అక్రమ కేసులో అరెస్టు చేసినప్పుడు మాకు అండగా నిలిచిన మా కుటుంబ సభ్యులు లాంటి సర్వేపల్లి ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేం– నా తండ్రి జైల్లో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి మాటలు మాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి, నేను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన నాయకుడు జగనన్న– జగన్మోహన్ రెడ్డి మా మీద చూపిన ప్రేమ అభిమానాలు మరువలేం, వారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కష్టపడి పని చేద్దాం– మేము ఏ రోజు పదవుల గురించి ఆలోచన చేయలేదు. సర్వేపల్లి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగితే చాలు అనుకున్నాం– 17 మెడికల్ కళాశాల తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది అయితే, వాటిని అమ్మాలని చూసిన ఘనుడు చంద్రబాబు– కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చిన ఒక హామీ పూర్తి చేయలేదు, ఎన్నికలకు ముందు ఆడబిడ్డ నిధి ఇస్తానని చెప్పిన చంద్రబాబు మీకు ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే ఆంధ్రాని అమ్మాలి అంటున్నాడు– నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నాం, కంపెనీలు వస్తున్నాయని కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప ఒక్కరికైనా ఉద్యోగాలు ఇచ్చారా!– నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు ఒకరికైనా ఇచ్చారా, కొత్త పెన్షన్లు ఎంతమందికి ఇచ్చారో చెప్పగలరా– రైతులకు సరిగా యూరియా ఇవ్వక అవస్థలు పడుతున్నారు– ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజల పక్షాన పోరాటం చేస్తాం– మాకు అండగా నిలిచిన సర్వేపల్లి ప్రజల ప్రేమాభిమానాలను ఎన్నటికీ మర్చిపోము– సమావేశానికి భారీగా తరలివచ్చిన సర్వేపల్లి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులకు, వేదికను అలంకరించిన పెద్దలకు, నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

# బాలికలు చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలి

## - మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** బాలికలు చట్టాలపై అవగాహన ఏర్పరచుకోవాలని తద్వారా రక్షణ పొందగలుగుతారని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే బాలికలు తమకు కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం శ్రేయస్కరం అన్నారు. బాలికలు అన్నింట ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రుల ఆశలను నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, న్యాయవాదులు ఆదినారాయణ, వాసుదేవరావు, సూర్యనారాయణ, ఎస్.ఎం.సి చైర్మన్ స్వామి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - హాజరు కానున్న 39,037 మంది విద్యార్థులు : జిల్లా రెవెన్యూ అధికారి మురళి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఇంటర్ మీడియట్ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి అధికారులను ఆదేశించారు. ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలపై తమ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ ఎంతో కీలకమని, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు, తప్పిదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27 నుంచి ప్రారంభమవుతాయని డిఆర్ఓ తెలిపారు. మొత్తం 119 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలు వరకు ఈ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఇంటర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు నిర్వహిస్తారని చెప్పారు. థియరీ పరీక్షలకు మొత్తం 39,037 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, మొదటి సంవత్సర పరీక్షలకు19,759 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 19,278 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇంటర్ మీడియట్ విద్యార్థిదశలో ఎంతో కీలకమని, పరీక్షల నిర్వహణలో, ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు జరగకూడదని ఆయన కోరారు. డిఆర్ఓ మురళి మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించాలని, జెరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్ల లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్‌టిసి బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, పారిశుధ్యం, త్రాగునీటి వసతుల కల్పనను పంచాయితీశాఖ, మున్సిపాల్టీలు పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రాలవద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ కేంద్రంవద్దా సిట్టింగ్ స్క్వాడ్‌తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. డిఈసి కన్వీనర్, ఆర్ ఐ ఓ ఎస్.తవిటినాయుడు మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల ప్రక్రియను వివరించారు. పరీక్షల నిర్వహణతోపాటు స్పాట్ వేల్యుయేషన్‌కు కూడా వివిధ ప్రభుత్వ శాఖలు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిఈఓ యు.మాణిక్యంనాయుడు, జిల్లా ప్రజారవాణా అధికారిణి రాజేశ్వరి, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఎంఅండ్ హెచ్ఓ జీవనరాణి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కన్వీనర్ రూపవతి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ ప్రసాద్, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రికెట్ మైదానంలో మెరిసిన సిరమ్మ

**కోరుకొండ, (రాజధాని వార్తలు):** "ఆడది అబల కాదు.. మైదానంలో దిగితే తిరుగులేని సబల" అని నేటి మహిళలు నిరూపిస్తున్నారు. శనివారం కోరుకొండలోని వైజాగ్ ఇంటర్నేషనల్ గ్రౌండ్‌లో జేఐటీఓ లేడీస్ వింగ్ నిర్వహించిన 'ధాకడ్ కొరియన్ క్రికెట్ టోర్నమెంట్' సందడి నెలకొంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉమ్మడి విజయనగరం జిల్లా చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ క్రీడాకారిణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, ముఖ్యంగా క్రీడారంగంలో యువకులకు ధీటుగా అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా నిలవడం యావత్ మహిళా క్రీడాకారులకు ఆదర్శమన్నారు. మన రాష్ట్రానికి చెందిన శ్రీచరణి అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రతిభతో జట్టును ప్రపంచకప్ విజయం వైపు నడిపించిందని గుర్తు చేశారు. నేటి యువత



ఆమెను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల వైపు ఆసక్తి చూపడం శుభ పరిణామన్నారు. మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని నిరూపించడానికి ఇటువంటి టోర్నమెంట్లు వేదికలుగా నిలుస్తాయని సిరమ్మ పేర్కొన్నారు. క్రీడాకారులు ఉత్సాహంగా, క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నిర్వాహకులు సిరమ్మను మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌వీఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలకు ప్రత్యేక వర్క్‌షాప్

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎస్‌వీఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉష సాఫ్ట్ కాంపోనెంట్‌లో భాగంగా మహిళలకు పారిశ్రామికత మరియు స్టార్టప్ శిక్షణపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్.కోట మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి మాట్లాడుతూ, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, స్వయం ఆర్థిక శక్తిని సాధించి జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త వ్యాపార అవకాశాలను గుర్తించి స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌లో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బి.ప్రసాద్ రావు, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.డి.ప్రవీణతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులుగా జొన్నలగడ్డ వెంకటేష్ పాల్గొని, మహిళలకు అనుకూలమైన




వ్యాపార అవకాశాలు, చిన్న స్థాయిలో పరిశ్రమలు ప్రారంభించే విధానం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్ మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ప్రేరణగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ పి.ఓ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ మెంటాడ రోడ్డు వరకు సాగింది. ఈ ర్యాలీలో మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్ సూపర్వైజర్లు శకుంతల, ఎస్ఎంసి చైర్మన్ స్వామి నాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

## - అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, సాయి రేవంత్







**బొండపల్లి (గజపతినగరం), (రాజధాని వార్తలు):** మండలంలోని ఒంపల్లి గ్రామ సమీపంలో గల శాంతినివాస్ అనాధాశ్రమంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమంలోని పిల్లలకు స్నాక్స్ ఐటమ్స్, పోషకాహారమైన గుడ్లు, ఆడపిల్లలకు చెప్పులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్, సాయి రేవంత్ విలేకరులకు తెలియజేశారు. తమ ఫౌండేషన్ సభ్యుడు చందన్ కిషోర్ తల్లి జ్ఞాపకార్థంగా, ఆయన సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిపినట్లు ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయి కుమార్, రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యుల పుట్టినరోజుల నాడు అనాథ, వృద్ధాశ్రమాలలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బొత్స చినతల్లి, ఆశిక్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లోనూ మహిళల 'ధాకడ్' జోరు

## - క్రికెట్ మైదానంలో మెరిసిన సిరమ్మ







**విజయనగరం, (రాజధాని వార్తలు):** "ఆడది అబల కాదు.. మైదానంలో దిగితే తిరుగులేని సబల" అని నేటి మహిళలు నిరూపిస్తున్నారు. శనివారం కోరుకొండలోని వైజాగ్ ఇంటర్నేషనల్ గ్రౌండ్‌లో జేఐటీఓ లేడీస్ వింగ్ నిర్వహించిన 'ధాకడ్ కొరియన్ క్రికెట్ టోర్నమెంట్' సందడి నెలకొంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉమ్మడి విజయనగరం జిల్లా చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ హాజరయ్యారు. శ్రీచరణిని స్ఫూర్తిగా తీసుకోవాలి ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ క్రీడాకారిణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఆమె ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

మహిళా శక్తి: ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, ముఖ్యంగా క్రీడారంగంలో యువకులకు ధీటుగా అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

ప్రపంచకప్ విజయం: ఇటీవల జరిగిన విమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా నిలవడం యావత్ మహిళా క్రీడాకారులకు ఆదర్శమన్నారు.

రాష్ట్ర గర్వం శ్రీచరణి: మన రాష్ట్రానికి చెందిన శ్రీచరణి అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రతిభతో జట్టును ప్రపంచకప్ విజయం వైపు నడిపించిందని గుర్తు చేశారు. నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల వైపు ఆసక్తి చూపడం శుభపరిణామన్నారు. ఉత్సాహంగా సాగిన టోర్నీ మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని నిరూపించడానికి ఇటువంటి టోర్నమెంట్లు వేదికలుగా నిలుస్తాయని సిరమ్మ పేర్కొన్నారు. క్రీడాకారులు ఉత్సాహంగా, క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నిర్వాహకులు సిరమ్మను మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం




**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో బిల్లల మెట్ట కాలనీలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. విష్ణుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు గ్రామాల్లోని ప్రజలను శుభ్రత పట్ల, వ్యాధుల నివారణ పట్ల చైతన్య పరచాల్సిన అవసరం ఉందని అన్నారు సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖకు, స్థానిక కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నమ్మి శ్రీనివాసరావు, ఎం. కృష్ణారావు, పి. మణికంఠ, వెంకటరమణ పాల్గొన్నారు. అలాగే కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బి.ప్రసాద్ రావు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్--1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ప్రవీణ, అధ్యాపక బృందం, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, దోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఈ పంట నమోదు వివరాల మార్పుకు అవకాశం



**కరప, (రాజధాని వార్తలు):** 2025 – 26 రబీ సీజన్ నుంచి ఈ–పంట నమోదులో వివరాలు కొన్ని మార్పులు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినట్టు కరప మండల వ్యవసాయ అధికారిని ఇమ్మిడిశెట్టి సత్య తెలిపారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం రైతులకు వారు సాగు చేసిన పంట వివరాలను చూసుకొనుటకు, ఏదైనా తప్పుగా నమోదు చేస్తే ఫిర్యాదు చేయుటకు, ఎలాంటి తప్పు లేకపోతే ధ్రువీకరిం చుటకు అవకాశం కల్పించారన్నారు. రబీ 2025–26 సీజన్‌కు సంబంధించి రైతుల కోసం వెబ్ అప్లికేషన్లో కొన్ని సదుపాయాలు ప్రారంభిం చారన్నారు. పంట నమోదు వివరాలను చూడడం, వాటిని ఆమోదించడం, అభ్యంతరాలు నమోదు చేయడం ఈ సదుపాయాలు వెబ్సైట్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. దానికి గానూ https://www.karshak.ap.gov.in/ecrop, https://www.agriculture.ap.gov.in లింక్ ద్వారా తన ఆధార్ నెంబర్‌తో లాగిన్ అయ్యి, ఈ పంట నమోదు వివరాలను తెలుసుకొని, ఎటువంటి తప్పులు లేనట్లయితే ధ్రువీకరించడం, ఏదైనా తప్పులుంటే ఫిర్యాదు చేసే అవకాశం రైతులకు కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎస్ఎం ఎస్ రూపంలో రెండు రోజులు ముందుగానే సంబంధిత రైతులకు పంట. నమోదు తేదీ సమాచారం ఇవ్వడం జరుగుతుందని, పంట నమోదు చేసిన వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులు మరొక ఎస్ఎంఎస్‌ను రైతులకు పంపడం జరుగుతుందన్నారు. దాని ద్వారా రైతు తన పొలంలో నమోదు చేసుకున్న పంట వివరాలను తెలుసుకొని వాటిని ధ్రువీకరించడానికి లేదా తిరస్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. మండల పరిధిలోని రైతులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే ఏఐ టెక్నాలజీ ద్వారా పంటల సాగు పరిస్థితులను విశ్లేషణ చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. ఈ పంట నమోదుకు చివరి తేది ఫిబ్రవరి 20వ తేదీ అని, ఈలోపు రైతులందరూ తమ పంట వివరాలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి ఐ. సత్య తెలిపారు.

# ఘనంగా బాలికా దినోత్సవ కార్యక్రమాలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట బ్రౌన్ పేటలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, విద్యా శాఖ సంయుక్తంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయుడు విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవ కార్యకమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే బాల్య వివాహలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, మనవహారం, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి పి పుల్లయ్య, ఐసిడియస్ సూపర్ వైజర్ యన్ ఉమాదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యాశాఖధికారి పి పుల్లయ్య మాట్లాడుతూ భారత దేశంలో బాలికల హక్కులు, భద్రత మరియు సాధికారతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 2008 సంవత్సరంలో కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభించినట్టు చెప్పారు. దేశంలో పెరుగుతున్న లింగ వివక్ష, ఆడ శిశు హత్యలు, బాల్య వివాహాలు మరియు బాలికల విద్యలో వెనుకబాటుతనం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ఈ దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు అని తెలియజేసారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోక్సో చట్టం ప్రకారం అబ్బాయి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, 0 నుండి 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు ఏవిధమైన సమస్యలు ఎదుకొ న్నట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత సర్వీస్ నెంబర్ 1098 లేదా పోలిస్ 112 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలి అని చెప్పారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాలవైపు మరల కూడదని తెలిపారు. బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. "బాలి కను రక్షిద్దాం...బాలికను చదివిద్దాం" అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సమాజ హితానికి కోరమాండల్ సేవలు అభినందనీయం : ఎస్పీ గరికపాటి బిందు మాధవ్

**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ మండలంలోని కోరమాండల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సమాజ హితానికి చేస్తున్న సేవలు అత్యంత అభినందనీయమని జిల్లా ఎస్పీ గరికపాటి బిందు మాధవ్ పేర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధుల నుండి రూ.10.50 లక్షల విలువ గల మహీంద్రా బొలెరో వాహనాన్ని కాకినాడ జిల్లా పోలీస్ శాఖకు సంస్థ అందజేసింది. శనివారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనం జిల్లాలో పోలీస్ సేవలు మరింత బలోపేతం కావడానికి ఉపయోగపడుతుంది. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్ష ణలో ఇది సహాయకారి అవుతుందన్నారు. సిఎస్ఆర్ నిధులతో పోలీస్ శాఖకు మద్దతుగా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరమాండల్ సంస్థను అభిలషిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాస రావు,



ఎస్బీ డీఎస్పీ కె.వివి.సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సర్పవరం ఇన్‌స్పెక్టర్ బి.పెద్దిరాజు, కోరమాండల్ ఫ్యాక్టరీ కాకినాడ యూనిట్ హెడ్ కె.జగన్నాథన్, సీనియర్ జీఎం (హెచ్ఆర్) పురుషో త్తమ పద్మనాభం, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ జివి సాయి కృష్ణ, సీనియర్ మేనేజర్ (సిఎస్ఆర్) వంశీ కృష్ణ, పిఆర్ఓ వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా పెనుగుదురులో అవగాహన ర్యాలీ

**కరప, (రాజధాని వార్తలు):** జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా కరప మండలం పెనుగుదురులో శనివారం ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు బండారి మురళి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ గ్రామ వీధుల గుండా జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి మురళి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపుని చ్చారు. పెనుగుదురు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటు మన హక్కు, ఎన్నికల సమయంలో సరైన నాయకుడిని ఎంపిక చేసుకోవడం ద్వారా మంచి పరిపాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ




కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు గంటా నానిబాబు, పెనుగుదురు నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి గోవిందరాజులు, మాజీ వైస్ సర్పంచ్ దేవి, గుబ్బల భవాని శ్రీను, కార్యదర్శి శ్రీకాంత్, వీఆర్వో వసంతకుమారి, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan